

_పి.వి.జి



ఉద్యోగ భారతంలో పడ్డ
జీవికి శతకోటి
దరిద్రాలుండటం
రూలు! ఈ రూలు
బారినపడ్డ బాధితుడికి
అనంతకోటి
ఉపాయాలుండటం
మేలు!!

'రేక్స్ కాస్మటిక్స్' ఆఫీసులోకి ఆ యువకుడు ఆదరాబాదరగా ప్రవేశించాడు.

రిజిస్టర్ కౌంటర్ వద్ద కూర్చొనున్న 'రెండు జడల—కళ్ళజోడు' రేణుక చదువుతూన్న నవలను మూసింది. అతని వంక ప్రశ్నార్థకంగా చూసింది.

"నాపేరు మురళి"

"ఓ.. మీరా?" అంటూ ఆ యువతి వొయ్యారంగా రిస్టువాచ్ కేసి చూసుకుంది." ఇంత లేటా? మీకసలు ఉద్యోగం పట్ల ఆసక్తి లేదేమో అనుకున్నారు ప్రొప్రయిటర్ గారు. ఆయనకేం సంజాయిషీ చెప్తారో! వెంటనే వెళ్లండి. అదిగో— ఆ ఎదురుగా ఉన్న గదే" అంటూ ఆమె ఇంటర్ కమ్యూనికేషన్ సెట్ మీట నొక్కింది.

మురళి క్రాపు సవరించుకుంటూ ప్రొప్రయిటర్ గదిలోకి ప్రవేశించాడు.

"మిస్టర్ మురళీ! ఇంటర్వ్యూకే మీరు ఇరవై నిముషాలు ఆలస్యంగా వచ్చారు" అంటూ ప్రొప్రయిటర్ ఎగాదిగా చూశాడు." తగిన సంజాయిషీ ఇచ్చుకోవడం మీ ధర్మమనుకుంటాను?"

"బాధ్యత కూడానూ...." మురళి గొంతు సవరించుకున్నాడు. "ఇక్కడ, ఏదో కన్ఫరెన్స్‌కు హాజరైన వాషింగ్టన్ ప్రతినిధి బస చేసి ఉన్న హోటల్— బయట ఒంటి గంట ప్రాంతంలో హత్యాప్రయత్నం జరగబోతూంటే అడ్డుపడి, ఆయన్ని రక్షించాను. అందుకే ఆలస్యం."

"వాషింగ్టన్ ప్రతినిధా?"

"మరేనండి"

బట్టతల మీది స్వేదబిందువులను జేబురుమాలుతో అద్దుకుంటూ, "ఆయన్ని హత్య చేయబోయిన దుర్మార్గుడితో మీరు తలబడ్డారా?" ప్రొప్రయిటర్ అడిగాడు.

"దుర్మార్గుడుకాదు సార్. దుర్మార్గులు.... వాళ్ళు నలుగురు. కత్తులు, మరతుపాకులతో ఆయన మీదకి

లంఘించబోయారు. నాకు మార్షల్ ఆర్ట్స్ తెలుసు. అంచేత, వాళ్లను చిటికెలో చిత్తు చేసేశాను.

"సరే అందుకు అయిదు నిమిషాలు పట్టి ఉందను కుందాం..." ప్రొప్రయిటర్ నొసలు చిట్లించాడు. "మరి, ఇరవై నిమిషాల ఆలస్యమైందేం?"

మురళి తాపీగా జవాబిచ్చాడు. "ఆ వారిస్థాన్ ప్రతినిధి ఆనందోద్రేకంతో నా రెండు చేతులూ పట్టు కొని, కూల్ డ్రింక్ ఏదైనా పుచ్చుకునిగాని అక్కడ్నుంచి కదలడానికి వీల్లేదని పట్టు బట్టారు.

"కృతజ్ఞత అంటే అలా ఉండాలి"

"కూల్ డ్రింక్ పుచ్చుకున్నాక కూడా ఆయన కృతజ్ఞతల వర్షాన్ని కురిపిస్తూనే ఉన్నారు— ఈ లోకాన్ని మరిచి పోయి. దాంతో ఎంతోసేపుగా టేబుల్ దగ్గర నిలుచున్న బేరర్‌కు నేనే బిల్లు చెల్లించాల్సి వచ్చింది" మురళి నవ్వాడు.


గుడ్. అది మీ సంస్కారం. మర్యాదంటే అదే!" టేబుల్ మీదున్న ఫైల్‌ను అందుకుని తిరగేస్తూ ప్రొప్రయిటర్ క్రీగంట చూశాడు మురళి వంక. "ఎందుకో మీరు చెప్పిన విషయాలను ఎంతగా నమ్మాలనుకున్నా నమ్మలేక పోతున్నాను...ఏం చేతంటే ఒంటి గంటప్పుడు నేను లంచ్ తీసుకుంటూ ఇక్కడ టి.వి. ఆన్ చేశాను. లైవ్ టెలికాస్ట్ కదా? ఆ హత్యా ప్రయత్నం గురించి ఒక్క విషయమైనా లేదే ఆ కవరేజ్‌లో? పైగా, ఆ కాన్ఫరెన్స్‌కు వచ్చిన విదేశ ప్రతినిధులందర్నీ టి.విలో చూపించారు. కాని, మీరు చెప్పిన ఆ వారిస్థాన్ ప్రతినిధి ప్రసక్తి ఎక్కడా లేదు మరి"

"అది మీరు గమనించక పోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. అన్నట్టు కుడి చెంప మీద పులిపురి కాయ ఉన్న ఓ వ్యక్తి మీకు కనిపించి ఉండాలే?"

"ఊహూ"

"అదే నేనూ అనుకున్నాను.... ఇందులో ఓ తమాషా ఉంది. అసలు వారిస్థాన్ ప్రతినిధికి అలా పులిపురికాయ లేదట. ఇలాంటి హత్యా ప్రయత్న మేదైనా జరగవచ్చునేమో అని ముందే అనుమానించి, ఆయన్ని పోలిన మరో వ్యక్తిని మన దేశానికి పంపించా రన్న మాట. టి.విలో ఆ నకిలీ ప్రతినిధి రెండు మూడు సార్లు క్లోజప్‌లో కనిపించాడు. మీరు గమనించి ఉండక పోవచ్చు."

బట్టతల తడుముకుంటూ ప్రొప్రయిటర్ "ఆ సమ యంలో మీరా మనిషిని రక్షించానంటున్నారు కదా— అదే సమయానికి ఆ మనిషినే టి.విలో మీరెలా చూడగలి గారు?" అన్నాడు.



"చిత్తు చేసిన ఆ నలుగురు దుర్మార్గులనూ పోలీసు లకు అప్పగించిన వెంటనే నేను నా పాకెట్ టెలివిజన్ సెట్‌ను బయటకు తీసి, ఆన్ చేశాను."

"అలాగా! రివాల్వింగ్ ఛైర్‌లో కాస్త వెనక్కివాలాడు ప్రొప్రయిటర్. "ఏదీ ఆ పాకెట్ టి.వి?"

"చూస్తారా?" ముసిముసి నవ్వుతో మురళి పాంట్ జేబుల్లోకి చేతులు పోనిచ్చాడు. షర్ట్ జేబులూ తడుము కున్నాడు. "అరే" అతని ముఖ కవళికలు మారాయి. "ఏమైంది? ఎలా పోయింది? ఎప్పుడో చల్లగా కాజేశా రెవరో" దిగాలుగా చూశాడు.

"ఐయామ్ వెరీ సారీ.." ప్రొప్రయిటర్ చేతనున్న ఫైల్‌ను ట్రేలో పడేస్తూ, "మరి, మీరు మార్షల్ ఆర్ట్స్‌లో తర్ఫీదు పొందినట్లు దరఖాస్తు ఫామ్‌లో తెలియ జేసినట్లు లేదు?" అడిగాడు.

"అనవసరమనుకున్నాను"

"ఏం"

"అదో అదనపు అర్హత అనుకోలేదు"

"ఐతే , ఇక్కడ అప్లయి చేసిన ఉద్యోగానికి మీరు అర్హులని ఎలా అనుకోగలుగుతున్నారు?"

"అర్హుడ్నయినా దొరుకుతుందన్న నమ్మకం లేదు. దాదాపు వంద అప్లికేషన్‌లలో—"

"వందకాదు! రెండు వందల నలభై అప్లికేషన్‌లు".

"చూశారా? అంతమందిలో నాకొక్కడికే ఉద్యో గం దొరుకుతుందని ఎలా అనుకోను?"

"ఐ...సి.." మురళిని ఎగాదిగా చూశాడు ప్రొప్ర యిటర్. "కనీసం అయిదు నిమిషాలు ముందైనా మీరు వచ్చి ఉంటే బాగుండేది"

"మీకు తెలియనిదేముంది? క్రితం రాత్రి కుంభ పోతగా కురిసిన వర్షానికి రోడ్డంతా బురదమయమై పోయింది కదా? ఒక్కడుగు ముందుకు వేస్తే, రెండ డుగులు వెనక్కు జారుతోంది కాలు"

"అలాంటప్పుడు మీరలా వెనక్కే వెళ్లి పోవాలి గాని,
ముందుకు ఎలా రాగలిగారు?"

"అందులో కష్టమేముందీ? అటు తిరిగి ఒక అడుగు ముందుకువేస్తే, రెండడుగులు ఇటు వెనక్కి జారుతూ, ఇలా ఇక్కడికి చేరుకోగలిగాను"

"ఓహో..అలాగా?" ప్రొప్రయిటర్ ఆవులిస్తూ టేబుల్ మీదికి వంగాడు. "మీరిక వెళ్లొచ్చు. రిజల్ట్ మీకు త్వరలోనే తెలియజేయబడుతోంది"

"థాంక్యూ సార్!" మురళి బరువుగా శ్వాస వదిలి వెనుతిరిగాడు. భారంగా అంగలు వేస్తూ రిసెప్షన్ కౌంటర్ దగ్గరికి చేరుకునేసరికి రేణుక రిసీవర్‌ను ఇంటర్ కమ్ సెట్ మీద ఉంచుతూ, "కంగ్రాట్యు లేషన్స్ మిస్టర్ మురళీ! మీరిక్కడ చీఫ్ సేల్స్‌మెన్‌గా సెలెక్ట్ అయినట్లు ప్రొప్రయిటరుగారు మీతో చెప్పమ న్నారు. మీరు రేపే డ్యూటీలో జాయిన్ అవవచ్చు" అంది నవ్వుతూ.

# డ్రీమ్స్ డిక్షనరీ!!

## బ్రహ్మచారి

బ్రహ్మచారి శతమర్కటః అన్నప్పటికీ బ్రహ్మచారిం కలల్లో కన్పించడం మంచిదే, పెళ్లికాని యువకులు తామే కలలోకి వస్తే అమ్మాయిల్నుంచి దూరంగా ఉండాలి. వారు ప్రేమలో పడే ప్రమాదం ఉంది. ఆడవాళ్లకలల్లో బ్రహ్మచారులు ప్రవేశిస్తే వారి స్నేహితులు దూరమవుతారు. ఒకవేళ రాజకీయనాయకుల కలల్లో బ్రహ్మచారి ప్రవేశిస్తే వారి స్వస్థానంలో మంచి, మర్యాదకు దెబ్బవచ్చే అవకాశం ఉంటుంది.

## బుట్ట

"బూచీ వాడా రారా! బుట్టల్లు కోరా!" అనేది చిన్నప్పటి పాట. అదే బుట్ట మీ కల్లోకి వస్తే ఖాళీగా ఉంటే మీకు అసంతృప్తి, విచారం కలుగుతుంది. కానీ అదే బుట్ట నిండుగా ఏదయినా వస్తువుల్తో నిండి ఉంటే విజయం తథ్యం. వద్దను కున్నా మీదే గెలుపు అవుతుంది. బుట్ట ఎక్కడి కన్నా తీసుకెళ్లడం మరీ మంచిది. త్వరలో శుభకార్య క్రమాలను నిర్వహిస్తారు.

## అకాడమీ

రద్దయిపోయినా అకాడమీలు, లేదా ఏదన్నా ఓ అకాడమీ మీ కలలోకి వస్తే మీ కున్న జ్ఞాన తృష్ణను తెలియజేస్తుంది. మీ బద్ధకం, చేసే ఆలస్యం వల్ల వచ్చే అవకాశాలు నెమ్మదిగా జారవిడుచుకుంటారు కూడాను. తెలివితేటలు ఉంటాయి కానీ వాటి గుర్తింపు ఉండదు. వాటివల్ల ప్రయోజనం ఉండదు.

ఆడవాళ్లకు అకాడమీ కలలోకి రావడం, అందులో ఉన్నట్టుగా రావడం అవసరాలను గుర్తు ఉంచుకుంటారు. కానీ, వాటిని తీర్చుకొని సరయిన ఫలితాలు పూర్తిగా పొందడం లేదన్న మాట.

## ప్రమాదం

ప్రయోగాలు అబద్ధం, ప్రమాదాలు నిబద్ధం' అన్నట్టు గా ప్రమాదం జరిగినట్టుగా కలలో వస్తే ప్రయోగాలు చేయవద్దని సూచన. సూచన పాటిస్తే మంచిది. లేకుంటే బాధ్యీ తన్నేయొచ్చు. ప్రమాదం మీకే జరిగినట్టుగా కలవస్తే జీవితంలో యుద్ధం చేసయినా సరే మీ ఆశయాలు సాధిస్తారు. ఇందులో మీ మిత్రులు సహకరిస్తుంటారు.

## సీతాకోక చిలుక

సింగారం చిందులు వేసే సీతాకోకచిలుకలు మీ కలలో కన్పిస్తే మీకు రావాల్సిన నాలుగు డబ్బులూ చేతికి అంది వస్తాయి. ఆడవాళ్లు, వెల్లమీద ఎగురు తున్న సీతాకోక చిలుకలను కల్లో చూస్తే వారి స్నేహితులద్వారా ఎంతో మేలుజరుగుతుంది.

'కలనశర్మ'